# ఫిలిం డిస్ట్రిబ్యూటర్లకు నా సలహాలు.

—పులిపాటి.

ప్రస్తుతకాలంలో టాకీఫిలింయొక్క మంచి చెడ్డలు, కష్టనిష్ఠురములు చాలావరకు మీమీద కూడా ఆధారపడియున్నవి. గాన తాముకూడ దీర్ఘంగా కొన్ని అంశములైనా యోచించండి:

దేశకాల పరిస్థితులను చక్కగా విమర్శనా దృష్టితో వ్యాపారరీత్యా ఆలోచించి, ముందు మనదేశముయొక్క భూగోళశాస్త్రం కొంతైనా చదివి, ఇన్ని కంపెనీలు, కుక్క గొడుగుల్లాగ లేకుండా నిర్మూలం చేయండి!

బాగా మూలధనం ఉన్నవారే ఈ కంపెనీలను స్థాపించండి!

మీరు తీసికొనబోయే పిక్చరులో, కథాభాగము, డైరెక్టరు, నటీనట సాంప్రదాయము, స్టుడియోల స్థితిగతులు బాగా విచారించి దిగండి!

పిక్చరు సాంతముకానిదే మధ్యమధ్య, అసందర్భమైన రష్‌ప్రింటులు, ఏవో కొన్ని తుంపులు చూచి, ఆసక్త్యాపడిగాని లేక ఉత్సాహంతో గాని, ధనం కుమ్మరించవద్దు. ఇప్పుడు జరుగు మ[...] అనర్థకములలో ఇదొకటి. అనేక కళాశూన్య చిత్రముఖంతో అంగలారుస్తూ ఉంటే మీరు చింకిగుడ్డలతో, చీరపేలతో గుట్లుమట్లు బయలు చేసి, మానసంరక్షణకు బదులు, వస్త్రాపహరణం చేస్తున్నారు: మామూలకన్నే ఈగతిపట్టింది.

మీకిచ్చే ప్రొడ్యూసరుగాని, స్టుడియోవారిగాని, స్టైలిలెటేరెంతుంటో పూర్తిగా విచారించి డబ్బుఇవ్వండి.

ఇవ్వదలచుకుంటే సాంతంగా ఇచ్చే పద్ధతిమీద ఉండవలెగాని, సగము, పాతిక అయిన తరువాత అవకతవకగా అప్రతిష్ఠపాలయి పిక్చరు మాత్రం ఆపవద్దు.

మీరు రిలీజు చేయ దలంచినప్పుడే కాలమాన పరిస్థితులుకనిపెట్టి హాల్సు, అక్కడయంత్ర నిర్మాణములు, మీరు స్వయంగాచూచి పోటీలు లేకుండా రిలీజు చేయండి.

రిలీజు చేయకముందే ఒకటికి నాలు పర్యాయములు ఇక్కడే యెవ్వరికి చూపక విమర్శనా దృష్టితో లోట్లు సర్దుకొని మరి రిలీజు చేయండి.

రిలీజుచేసిన పిక్చరుమాత్రం మరల, కిరాయిటెంట్ల కిచ్చేశారని, స్వప్నంలోకూడా వెనుకకు తీసికొని రానివ్వద్దు. ఖర్చుపెట్టవద్దు. ఆడబ్బుతో మరోవ్యాపారం చేసికోండి.

పిక్చరు మీరు తీసికొనునప్పుడు స్టుడియోవారికి, ప్రెస్సులవారికి, నటీనటకులకు, డైరెక్టర్లకు, కవీశ్వరులకు జీతాలు, మరి బాకీలు ఏమయినా వున్నవా అని గట్టిగా విచారించి అవి చెల్లించి తర్వాత సైటుపెట్టండి. లేకపోతే పృథాగా కోర్టులు, దావాలు.

ఇన్నివిధాల జాగ్రత్తగా గ్రహగతుల పరీక్షించి పబ్లిసిటీ అతిమెలకువతో చేసికొని రిలీజు చేస్తే ఆపైన పరమేశ్వరుడున్నాడు మీరుపెట్టిన సొమ్మయినా నష్టంలేకుండా రావడానికి. అంతేగాని కళ్లుమూసుకొని దిగారా, సువర్ణకంకణానికిఆశించి ఊబిలోదిగిన వృద్ధ శార్దూలంలాగా కూలిపోతారు. మీయిష్టం. నేచెప్పటం కష్టంగా తలంచవద్దు. మనసుకు మనసే సాక్షి. ప్రతివారికి అనుభవమేగా! గానజాగ్రత్త.

---

# ముందుకుమార్గం స్పష్టంగా కనిపిస్తున్నది.

## గాంధియే మననాయకుడు.

### నెహ్రూపండితుని ఉపన్యాసం.

అలహాబాదులో పురుషోత్తమదాసు టాండను పార్కులో సెప్టెంబరు 8 వ తారీకు సాయంత్రం బహిరంగ సభలో ఉపన్యసిస్తు జవహరలాలు నెహ్రూగారిట్లా అన్నారు.

బలాబలాలు తేల్చుకు నేసమయం వస్తున్నది. పోట్లాట దీర్ఘమైనదిగా, తీవ్రమైనదిగా యుండవచ్చును. రాజీబేరాల కాలం అయిపోయింది.

సంపూర్ణమైన స్వాతంత్ర్యానికే మనం అంగీకరిస్తాం. అంతకు తక్కువ దేనికైనా ఒప్పుకోము. గత కొలదిసంవత్సరాలుగా మనబండి కొంచెం దారితప్పి నడుస్తుందేమో అనుకున్నాంకాని మన వారు వలలో పడలేదు. ఇప్పుడు మన ముందుకు మార్గం స్పష్టంగా కన్పిస్తున్నది. మనమిప్పుడవలంబించవలసిన చర్య ఏరూపం దాలుస్తుందో నేను చెప్పలేను. కాని మనం మొదటినుంచీ అంగీకరిస్తు వచ్చిన సిద్ధాంతాలకు అనుగుణ్యంగానే ఆ చర్య వుంటుంది. మహాత్మాగాంధీ మనలను నడిపిస్తాడని నేనాశిస్తున్నాను. అహింసా సిద్ధాంతాన్ని గట్టిగా పురస్కరించుకొని మనం ప్రవర్తించవలె. అందరు త్యాగమునకు సిద్ధపడవలె. ప్రతివ్యక్తిమీద ఈజవాబ్దారీ వున్నది.

గత 55 ఏండ్లనుండీ మనం పెంపొందించుకున్న జాతీయతను ధ్వంసం చేయడానికి బ్రిటిషు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. పైగా మనలోని అంతర్యభేదాలను గోరంతలు కొండంతలుగా చూపించడానికి ప్రయత్నం చేస్తున్నది. వలంటీరుసంస్థలను నిషేధించడం అన్యాయం. కాని అప్రశ్నపైన ఇప్పుడు తగాదా అనవసరం. అంతకంటే పెద్ద సమస్యలపైన లడాయి రాబోతున్నది.

నాజీపరిపాలన మాకిష్టంలేదు. అది క్రూరమైనది. అసియా నామంటే సామ్రాజ్యవాదం. అదేవిధంగా ఆసియా నామలను తక్కువగా చూచే ఏవిధానంతోనూ మాకు పనిలేదు. సామ్రాజ్యం అనికాకుండా, అది మరోపేరుతో వ్యవహారించినప్పటికీ ఫలితంఒకటే అవుతుంది.

యుద్ధానంతరం పెద్దసామ్రాజ్యాలు నిల్వయుండవు. గొప్పమార్పులు జరుగుతవి. ఇండియా అందులో సంబంధంలేకుండా వుండజాలదు. ఈకొన్నిలు, ఆకొన్నిలు మెంబర్ల సంఖ్యజాస్తీ చేస్తే ఏమవుతుంది?

---

# వలంటీరు సంస్థల నిషేధించ వద్దు-

వలంటీరు సంస్థల నిషేధిస్తూ ఇండియా ప్రభుత్వం గావించిన వుత్తర్వును బొంబాయి రాష్ట్రీ హిందూమహాసభ కార్యవర్గవారు ఆగస్టు 31 తేదిసమావేశమై ఖండించినారు. హిందూమిలిషియా, అటువంటి ఇతరములైన శాంతియుతమైన వలంటీరు దళములపైని నిషేధములను ప్రభుత్వం వెంటనే తొలగించవలెనని తీర్మానించిరి.


అక్టోబరు మాసాంతమున, అఖిలాంధ్ర కేంద్రములయందును విడుదల కాబడును

జయా ఫిలిమ్సువారి సాంఘిక చిత్రం




For Particulars Apply to: JAYA FILMS Ltd., Mylapur, Madras.

## కథ: త్యాగం

(6 వ పేజీ తరువాయి)

స్వామీ! మహాప్రసాదం- అంటూ సాష్టాంగంగా క్రాంవెల్ పాదాలమీద ఒరిగి ఆశ్రువుతు కన్నీటితో నే అతని పాదాల్ని అభిషేకించిందా పేద తరుణి.

★

ప్రపంచంలో ప్రతిమానవుడికీ భగవంతుడు కష్టాలు చూపినట్టేఉండి యేటిధంగా మళ్లీమంచి దోవ చూపుతూ వుంటాడో ఆలాగే సుఖాలు చూపినట్టే చూపి, మళ్లీ బోర్లా పడదోస్తుంటాడు. చలనచిత్రంలో దర్శకుడు పట్టుణ్ణేఎట్లా "క్లోజప్పు"లో దగ్గరగాచూపెట్టి మళ్ళీ లాంగ్ షాటులో దూరంలోనుక పోతాడో అట్లాగే భగవంతుడుకూడా యీప్రపంచికి నాటకాన్ని డైరెక్టు చేస్తుంటాడు.

ఇప్పుడా మెకు సుఖంచూపి నట్లేవుండి తిరుగా మహాసంకటయంలో తోశాడు దేవుడు.

ఆదేంటో!

ఏంతోకాదు, తనప్రియుణ్ణి యీపాటికి రాజాజ్ఞాను సారంగా ఉరితీశేసే వుంటారు.

నిజంగానా?

ఏమో! ఆమెకు ఎడంకన్ను గురుతూంది. యీ సంశయంతో క్రుంగిపోతూ నే త్వరత్వరగా నడిచి కారాగృహం సమీపించిందా యిల్లాలు.

అక్కడ తనప్రియుడు కనుపించలేదు.

ఆమె హృదయంలోని ఆశాజ్యోతి ఒక్కసారిగా పెద్దవెలుగు వెలిగి ఆరిపోయింది.

చూచారా: భగవత్సృష్టిలో కష్టాలూ ఎండమావులే. సుఖాలూ ఎండమావులే.

★

గబగబా స్మశానంవేపు పరుగెత్తింది.

అక్కడే తనప్రియుణ్ణి ఉరికంబానికిగట్టి వేసి కత్తులెత్తబోతున్నారు

(ఈసమయంలో ఆ ప్రేమోపాసకురాలి హృదయావేదన కవులు వర్ణించగలుగుతారేమో గాని, యిప్పుడు మాత్రం మీకేవోదిలాను)

తత్క్షణం ఒక్క పరుగుతోపోయి ప్రియుడి పాదాలమీద సాష్టాంగంగా వాలిపోయింది.

హా! నా చేతులు నా అధీనంలోలేవు- లేను- లే!

...డు మాటలుమాత్రం ఉరికంబానికి ...గ్యనంగా కండ్లుమూసుకొని వున్న ...రుషుడి నోట్లో వెలువడ్డాయి. అతని పైన ఆశే ముగించుకుని నిశ్చలంగా అట్టే నిలబడిపోయాడు. ఆమె ...కను అప్పపాటు కాలంలో అతని విడిచిపెట్టుండేవాడే.

...తొందరచేసి ఇవతలకి లాగి...కూ.

...వశేచి క్రాంవెల్ క్షమాపత్రం ...చూపెట్టిందామె గంభీర దృష్టుల్తో. ...ందరూ నిర్ఘాంతపోయి అట్టే స్తంభించిపోయారు.

క్షమాపత్రం చూడ్డంతోటే భటులు గడగడా వొణుకుతూ వెంటనే ఆ బంధితుడి కట్లు విప్పి, బంధనిముక్తుణ్ణి చేశారు.

ఆ సుందర పురుషుడు ఆనందాతిశయంతో ప్రియా! నీ ప్రియుణ్ణి బ్రతికించావుగదూ! నువ్వే ధన్యమూర్తివి. నిజంగా నేనదృష్టవంతుణ్ణే— అంటూ చేతుల్ని ఆమె మెడకు చుట్టి లాలిస్తూ, ప్రణయసాగరంలో వీలను దైపోయాడు.

ఆమె ఇప్పుడు వీరవనితకాదు- ముగ్ధ- ప్రియుడి ప్రణయాలింగనంతో కష్టాల్ని మరిచి పరవశత్వం పొందిన ప్రేమమూర్తి-

**('Strength of Love' నుండి)**

## కొవ్వూరపు కవులకు సన్మానం

---

### రేఖాల రు 116 లు.

5 తేది సభలో రేఖాల పట్టయ్య రు 116 లతో కవులను సన్మానించి తండ్రుల సమకరించాడు.

★

### మూడు నూటపదహార్లు.

8 తేది సభలో తిక్కవరపు రామిరెడ్డిగారు రు 116 లు, తూములూరి శివరామయ్య పంతులు రు 116 లు, ఇతర పెద్దలు రు 116 లు సమర్పించి చరితార్థులయ్యారు.

### రుచిలేదు.

తే 5 ది సభలో నేను తేనుగాని సమస్యాపూరణాలు బాగున్నవన్నాడు నామిత్రుడు.

తే 8 ది సభలో ఆ ఆసుధార ఏమీ రుచించలేదంటే క్షమించండి.

★

### ఉన్నమాట.

కవులను అందరుకలిపి ఒక నూటపదహార్లతో నే గౌరవించియుంటే చాలు. ఇంకా మనం ఆదరించవలసిన జాతీశాలలు రాయప్రోలు, జాషువ, ఇత్యాది పర్గముందిగా!

★

### మరొకటంత

మన నెల్లూరు నిడివరతే పిశుపాటి అష్టావధాని దర్గమ్మకొంద గట్టాడు. "అవధాన సత్కారులందు ప్రజ్ఞాధిక్యములు గమనింపబడవలసి వడనో" అని-

ఈ అతివ్యాప్తి రోగం రానీకింకను రాదుగదా కొంచపడిని.?

—చిత్రగుప్తుడు.

---

## నెల్లూరుజిల్లా హిందూమహాసభ

మైమహాసభ ఎన్నికలు 1-9-40 తేది సా॥ 6 గంటలకు పురమందిరమున శ్రీఅష్టకాల సుబ్రహ్మణ్యం (వకీలు) గారి అధ్యక్షత క్రింద జరిగినవి షుమారు 4 వందలమంది హిందువులు సభకు హాజరైరి.

అధ్యక్షులు: శ్రీ అ॥ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు: యం. విశ్వనాధరావు, రా॥ సా॥ అన్నదేవుల గోవిందురెడ్డిగార్లు. కార్యదర్శులు: కాలతి రామనాథం, సి. లక్ష్మణగుప్త, క. బిందు మాధవరావు, (జనరల్ సెక్రటరీ) గారలు. ట్రెజరర్: బొమ్మిశెట్టి రంగనాథంశ్రేష్టి. మెంబర్లు: పూరిబండి కేశయ్య, జి. వి. సుబ్రహ్మణ్యం పాటూరు సుబ్బరామయ్య, గాజులపల్లి ఆదికేశయ్య, రాయవరపు సుబ్బారావు, దేగా రామయ్య, దువ్వూరు సుబ్రహ్మణ్యం, భిట్టా వర్సగయ్య, పి. వి. యస్. శాస్త్రిగార్లు ఎన్నుకొనబడిరి.

---

## బెజవాడలో సంస్కరణ వివాహం.

బెజవాడ చింతలపాటి నారాయణరాజుగారి వితంతుపుత్రిని, ఈ గ్రామవాస్తవ్యులు ఉప్పలపాటి రామకృష్ణంరాజుగారు వివాహమాడారు. వరునిత్యాగం ప్రశంసార్హం. —ఒక విలేకరి.

## కావలి.

చిన్నచిన్న అంగళ్లవద్ద ఈ గోల ఏమిటండి? వీరు సేల్సుమానులా ఎమిటో?

—ఒకడు.


సకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యౌషధము





అ మృ తాం జ న ము

---




తామరమందు

సకలవిధములైన చర్మవ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును




"శాంతాచికిత్సాశ్రమము" — డాక్టర్ సి.ఎ. కె. చార్య.

పల్సు స్పెషలిస్టు (నాడీ నిపుణులు)

హెడ్డాఫీసు: ఒంగోలు :: బ్రాంచి: నెల్లూరు.

నెల్లూరులో గురువారం మొదలు ఆదివారం వరకు ఉందురు.

కన్సల్టింగు ఫీజు రూ. 1—0—0

టవునులో యింటికివచ్చి పరీక్షించి సలహో యిచ్చుటకు. రూ. 2—0—0

బీదలకు ఉచితము!

ఉదయం 7 గంటలు మొదలు 9-30 వరకు

సాయంత్రం 3 ,, ,, 5 వరకు

తతిమ్మారోజులలో ఒంగోలు లోనుందురు.



సర్వవిధ రోగములకు, రోగులు ... ఆహారములతో

శ్రీమాన్ చిలకపాటి ఆచార్యులుగారు

ఈ పరీక్ష చికిత్స, ఔషధాలన్నియును, ...

# అఖిల భారత రైతు దినోత్సవాలు

## బోగోలు

నే 1 వ తే॥ ఒక గొప్ప ఉత్సవం రైతు, కూలీ, విజయవాడా ల్లో గ్రామమంతా జరిగింది. తర్వాత కుంచా కొండయ్య అధ్యక్షత క్రింద జరిగిన బహిరంగసభలో రైతుకూలీ నాయకులు ఆచార్య రంగా గారి అరెస్టును నిరసనము జూపుతూ వారిని వెంటనే విడుదలచేయవలెననియు, మందసా దురంతాలకు సానుభూతి జూపుచు ధనం సహాయం చేయవలెననియు, రైతుపండించే పంటకు కంట్రోలు ఉండకూడదనియు తీర్మానాలజేసిరి

— మెతుకు వెంకయ్య.

★

## ఆలకిహారపాడు.

1 తేది నగరసంకీర్తన పెద్దఉత్సవం జరిగింది సాయంత్రం వనిపర్తి వెంకట్రాజు గారి అధ్యక్షత క్రింద సభజరిగింది. వాక్ని ఆమరయ్య గారు అంతర్జాతీయ పరిస్థితులగూర్చి ఉపన్యసించిరి. సభలో రంగా, నాగినేనివెంకయ్య, బుర్లా సుబ్బరామ రెడ్డిగార్లను విడుదల చేయవలసిందనియు, మందసా కేసులు ఉపసంహరించుకోమనియు, రైతుకూలీల సమస్యలపట్ల సేవజేస్తున్నందుకు ఆంధ్రప్రభ, గోభూమి, ప్రజామిత్ర, జమీన్ రైతు పత్రికల నభినందిస్తూ తీర్మానములజేసిరి.

★

## బలిజేపల్లి

కడప తాలూకా బలిజేపల్లిలో 1 తేది అ. భా. రై. దినోత్సవం జరుపబడెను. సభలో నాగయ్యమున్నగువారుపన్యసించిరి. రంగా గార్ని విడుదల జేయమనీ, మందసా కాల్పులగురించి విచారణ జరపవలెననీ, బంజరు భూముల పేదలకివ్వమనీ, సారెస్టు బాధల తీర్చమనీ మున్నగు తీర్మానముల గావించిరి.

— ఒ. వి.

★

## మోడమీదిపల్లె

కడపతాలూకా మోడమీదిపల్లెలో నూతనంగా రైతు మహోత్సవం 1 తేది జరుపబడెను. రంగాగార్ని విడుదలచేయవలసిందనీ, మందసా దురంతాలగూర్చి గర్హిస్తూ తీర్మానాలు గావించిరి.

— ఒ. వి.

★

## ముండ్లపల్లె

కడపజిల్లా ముండ్లపల్లెలో 1 తేది సభ జరిగింది. సభలో రాచకీయాలగూర్చి, నిర్బంధాలగూర్చి, మందసాదురంతాల గూర్చి ఉపన్యసించిరి. వీటినిగర్హిస్తూ తీర్మానాలు గావించిరి.

— ఒ. వి.

★

## పాతకడప.

1 తేది నాగపట్నాభిరామరెడ్డి గారి అధ్యక్షత క్రింద మహాసభ జరిగెను. కె. రంగారెడ్డి గారు రంగాదే ప్రాధాన్యత, మందసా దురంతాలగూర్చి ఉపన్యసించిరి. సభలో రైతు నాయకులు రంగ గార్ని విడుదల చేయమనీ, మందసా కేసుల ఉపసంహరించుకోమనీ, మందసానిధికి సాయపడమనీ, రైతుపంటలకు కనీసధరలు నిర్ణయించమనీ, యుద్ధనిధికి ప్రభుత్వం నిర్బంధంగా చందాలు చేయనట్లు అధికార్లు చేస్తున్నారు గాన [illegible] ఇవ్వకూడదనీ తీర్మా [illegible]

5-పేజీ కొరవ.

## మన నటులు

నాటకాలేలావున్నా మున్ముందే సినిమా టాకీల కొక గొప్ప జాతకముంది. ఈ కళను వృద్ధిరించి ఆంధ్రుల టాకీలు దేశంలో మరే టాకీల కన్నా తీసిపోవనిపించు కోవాలనంటే అందుకు నటులే కారణభూతులుకావాలి. ఈనటులలోనుంచి ముందుకు డైరక్టరు తయారుకావాలి. మొన్న నే హాలీవుడ్డులోని గొప్పడైరక్టరు జాక్ క్రాన్వెల్ (Director of "Madefor each other") అనే అతను ఏమన్నాడో తెలుసునా! డైరక్టరు గాదలచుకొన్న వాడికి యీ క్రింది మూడు పనులు మొదట చేయవలసిన వన్నాడు.

(1) మొదటనటుడికి నానావిధములైన పాత్రలను నటించి మెప్పుపొందు:

(2) అంతట పలువురు డైరక్టర్లక్రింద పనిచేసి ఒక్కొక్కరిలోని విశేషములేవో తెలుసుకో:

(3) డైరక్టర్లయందుండే లోపాలను కనుక్కొనివాటిని వదలివెయ్యి; అంటే చేయరాని పనులేవో తీర్మానించుకోని వాని తప్పక మానుము;

అంతట యితనులకడ టెక్నిక్ నేర్చుకొని డైరక్టరు కావచ్చునన్నాడు. కనుక శ్రద్ధ, ఆశ, కుతూహలంవుంటే ప్రతినటుడున్నూ ఒక నాటికి గొప్పడైరక్టరు కావచ్చును. డబ్బే దైవమనుకొని అందుకు గాను చేతగాని వేషాలైనా వేసేందుకు ఒప్పుకునేది తగదు. యీలాంటినటులు గౌరవాన్ని కోల్పోవడమే గాక లోకంలోని నటవర్గానికే అపఖ్యాతి సంపాదించిన వారౌతారు. నటులందరు మంచిగౌరవం సంపాదించుకొంటూ ఒక సంఘంగా కూడి నటుల మర్యాదలకు లోపం రాకుండా వుండేందుకు గాను న్నూ, ప్రొడ్యూసర్లు, డైరక్టర్లు, ప్రేక్షకులు, పత్రికలు వారి విషయంలో మర్యాద, ఆదరణ చూపేందుకుగానున్నూ కొన్ని నిబంధనలను ఏర్పరచుకోని అందరు నటులున్నూ ఆ నిబంధనలకు లోనై నడుచుకుంటూంటే సఖ్యభావం బలంగనుక నటులకు కష్టాలు తప్పతాయి. సంఘంలో గౌరవ మెక్కుతుంది. వారివారికి తగిన పదవులు జీతాలువిస్తాయి. కళవృద్ధిరించబడుతుంది. ఇప్పుడు సినీమా లంటే కూడని సేవారుకూడా అప్పుడు ప్రేక్షకులౌతారు. వ్యాపారం వృద్ధౌతుంది. నిరుద్యోగపు ప్రశ్నను కొంతసాధించిన వారవుతాం. ఆంధ్రులకు, ఆంధ్రకళకు సర్వమంగళమౌతుంది.

—(28-4-39 జమీన్ రైతునుండి)

## గూడూరు న్యూస్

### ఇంటిబిడ్డలకు గతిలేదా.


విద్యార్థి సంఘంవారు స్కూలులో మీటింగులు పెట్టుకోనడానికి నాకధికారం లేదంటాడు హెడ్ మాస్టరు. మల్లయ్య, పుల్లయ్య టీపార్టీలకు బడిలోని బల్లలు, కుర్చీలు యిచ్చే అధికారం మాత్రం ఉందా ఏమిటి?

★

### ఆడవాండ్లగేటు దగ్గర పీ రెవరండీ?

సినిమా దేరావద్ద ఆడవాండ్లగేటుదగ్గర ఈ మం. ఎ. టి. యు. డి. కి ఏంపనండి?

— ఒక విలేకరి.







## పుస్తకాలేగాదు షాపుసామానులు గూడ

మావద్ద అన్నిరకముల స్కూలుపుస్తకములేగాక షాపు సామానులు బట్టన్సు, బ్లేడ్సు, బెల్టులు, సంచులు, సబ్బులు, క్లిప్పులు, పౌక్ టక్ పెన్నులు, పాళీలు, మనిపర్సులు, సైల్సు, హాల్డాల్సు టేటరిలైట్సు, రిబ్బన్సు, గొడుగులు, అట్టలు, అన్నిరకముల ఆటవస్తువులు, అందమగు బొమ్మలు, కంటిఅద్దములు, అద్దములు, యివి, యవి యననేల షాపు సామానులన్నియు మావద్ద సరసమైన వెలలకు దొరకును. అన్నిరకములు టోకుధరలకే విక్రయించబడును. ఒకమారు మావద్ద కొన్న మా సమ్మకము మీకు తెలియును.

కృష్ణా అండ్ కో., బజారు, నెల్లూరు.

జి. సుబ్బారావు, ప్రొప్రైటరు.

## పులుగుండ్ల నరసింహ శాస్త్రిగారికి సువర్ణకంకణ బహూకరణము

అనుర్వేదాచార్య, ఆయుర్వేదరత్నాకర, శ్రీ పులుగుండ్ల నరసింహశాస్త్రిగారి సన్మానార్థం 31-8-40 తేది సా॥ నెల్లూరు పురమందిరాన



గొప్ప సభ జరిగింది. పండితులు, కవులు, పుర పెద్దలు మున్నగువారు చెక్కుమంది సభ నలంకరించిరి.

సభాధ్యక్షులు కోట నరసింహం పంతులు నెల్లూరు పౌరులు తమ పండితులకు చేయుచున్న సన్మానములు గమనార్హములనియు, నేటి సన్మానమునకు శ్రీ శాస్త్రులవారెంతయు అర్హులనియు చెప్పిరి.

పిచ్చయ్యశాస్త్రిగారు శాస్త్రులవారిచే ఆంధ్రీకరింపబడిన 'దర్పదళనము' నుండి కొన్ని రసఘట్టాలను శ్రావ్యముగ చదివి వినిపించిరి.

దూర్వా శర్మగారు మాట్లాడుతూ శాస్త్రులవారి రచన క్షేమేంద్రుని కృతికి మెరుగు పెట్టించెననిరి.

దంటు అవధానిగారు తమపీఠపక్షాన శాస్త్రులవారికి నూత్న వస్త్రములు సమర్పించి సన్మానాధ్యక్షతను వహించిరి.

కొప్పరపు కవులు శాస్త్రులవారిని ఆశుకవితా సుమంబుల ఆశీర్వదించిరి. కాళిదాసుగారు శాస్త్రుల రచిపాకాల నభినుతించిరి.

అధ్యక్షులు శాస్త్రులవారికి సువర్ణకంకణమును సమర్పించి చేతికి తొడగిరి.

శాస్త్రులవారు తేచి సన్మాన బహూకరణాలకు పౌరుల ఆదరాభిమానాలే కారణమని నమ్రోక్తితో కృతజ్ఞత చెప్పిరి.

ద్వితీయ కంకణానికిగూడా శాస్త్రులశిష్యుడు మంచికలపాటి రామయ్య అప్పుడే కొంతడబ్బిచ్చి కొర్వ రానే భరిస్తాననెను.

ఇంకా శిష్యుల సన్మానపత్రాలతోను, పెద్దల ఆశీర్వాదాలతోను సభ నిర్విఘ్నంగా, విజయవంతంగా ముగిసింది.

—ఒక విలేకరి.

—

## నెల్లూరుమండల ఆర్యవైశ్య సంఘము.

గత తే 9 ది పైసంఘ సమావేశం జరిగింది. తాలూకా ఫిర్కా సంఘములు స్థాపించుటకై కొందరు పెద్దలు జిల్లాలో పర్యటనము చేయ నిశ్చయింపబడెను. ఖర్చులకు అప్పుడే రు 51 లు చందాలు వేయబడెను.

కె. వెంకటరంగం శెట్టి,
కార్యదర్శి.

—

## నెల్లూరుపట్టణ చేనేతసంఘస్థాపన.

పెంచెల వెంకట్రామలుగారు 4 తేది సభలో ఇండియాప్రభుత్వం చేనేతకు ఇవ్వదలచిన రక్షణలగూర్చి ఉపన్యసించిరి కనీసకోర్కెల తీర్మానం ఆమోదింపబడింది. సంఘకార్యవర్గ ఎన్నికలు జరిగినవి.

—ఓ. వి.

## సైదాపురం ఫారెస్టు పంచాయితీ.

ఫారెస్టు పంచాయితీ ప్రెసిడెంటు ఎక్కువ అక్రమములు చేస్తున్నారు. అక్రమాలు ... చేసినవారు ... పోనీ!

పంచాయతీ బోర్డులో రు 120 లు దుర్వినియోగం చేశాడని సర్ చార్జి కెత్తినబడి యీనాటికి కట్టని వ్యక్తి తిరుగా యీనాడు ఫారెస్టు పంచాయతీ ప్రెసిడెంటుగా ఉన్నాడే! వారి వద్ద జామీనైనా ఏమన్నా పుచ్చుకోగూడదా? ఆ నేపకెనూ కనీసం లిమిటేషన్ అయిందా?

—రైతుబిడ్డ.

—

## బోగోలు.

కానిస్టేబిలు అక్రమం చేశాడని పైవారికి మహజరు.

బోగోలు బజారులోని చిన్న చిన్న దుకాణదార్ల హెడ్ కానిస్టేబిలు అక్రమంగా తమమీద న్యూసెన్సు కేసులు పెట్టించాడనీ, పంచాయతీ కోర్టువారు సదరు హెడ్ కానిస్టేబిలును యీ కేసుల అక్రమాన్నిగూర్చి అడుగగా కావలికి కేసులు ట్రాన్సుఫరు చేసుకొంటానని వాయిదా తీసుకున్నాడనీ, విచారించి న్యాయం కలిగించమనీ పైవారికి మహజరు పెట్టుకున్నారట.

—ఓ. వి.

—

## ముస్లింలీగు తీర్మానం

బొంబాయిలో సమావేశమైన ముస్లింలీగు కార్యవర్గం వారు సెప్టెంబరు తే 3 దిన తాము గావించిన మూడు తీర్మానాలను ప్రకటించినారు. వాటి సారాంశమిది.

పాకిస్థాన విధానం వదలుకోవడంలేదు. ఇప్పట్లో యుద్ధప్రయత్నానికి బ్రిటిషు ప్రభుత్వంతో సహకారం సల్పుదానికి ముస్లిములు పూనుకోనవచ్చు. ఇదివరకటికంటె ముస్లింకోర్కెలు ఎక్కువగా వైస్రాయి ప్రకటనలో మన్నింపబడినవి. అయినా ఇంకా విశదీకరింప బడవలసిన విషయాలు చాలావున్నాయి.

—

## గూడూరు విద్యార్థి సంఘం

పైసంఘ సమావేశము గత 29 తేదిహైస్కూలు మైదానంలో జరిగెను. వి మందరయ్య, కార్యదర్శిగను, జి. వి. రమణయ్య సహాయకార్యదర్శిగను, కోశాధికారిగను, మరి 5 గురు కమిటీ సభ్యులగను, ఎన్నుకొనిరి.

—ఓ. వి.


—

## దిపి తా॥ కాజగ్రామ రైతుసంఘం.

1 తేది సభలో ఆయివంపూడి డ్రెయిన్ కాలువ వల్ల 50 గ్రామములు మునుగుపోవుటకు ఆటంకంగాన రపేరి చేయుమనీ, రిజిస్ట్రేషనులో తీసుకునే పట్టాట్రాన్సుఫర్లవల్ల 0-8-0 ... లాభంలేదని, పల్లపట్టివారు తామే ప్రతిఏటా పట్టాలు యివ్వవలసిందనీ, ప్రభుత్వ నిర్బంధాలు అక్రమమనీ, మెట్టపాగుకు తేనిభూములు మాగాణీ సాగుచేస్తే అపరాధం విధించుట అక్రమమనీ తీర్మానాలు గావించిరి.

—ఓ. వి.

—






ట్రేడ్ మార్కు

రిజిష్టరు 2480

### కాకర్ల కామాక్షియ్యగారి పక్షవాత నివారణీ డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్రవాతం, చర్మ్మ, తిమ్మిర్లు మొదలగు రోగముల జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినవి. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే ఉపయోగించుడు.


రుజువులు లేకపోయినా పెట్టుకోని ... గమనించి చూడుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్‌డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
కాకర్లవారివీధి, కాళమ్మగుడి ప్రక్కన, నెల్లూరు.

---

***SALE! SALE! SALE! Reduced Sale Price Rs. 3-12-0***



### జెంట్సు లివర్ రిస్టువాచ్ నెం. 44

పూర్వపుధర రు. 8. ఇప్పటిధర రు. 3-12-0. స్విడ్జర్‌లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినవి. ఒక్కనిమిషమైనను తేడా లేక కాలం సరిగాచూపును. ఇండియా అంతటను అనేక వేలు యీమాదిరి గడియారములు అమ్మియుంటిమి. కాని యింతతక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44 రు 3-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

**Western Swiss Watch Co.,**
*Direct Importers* POST BOX No. 68 MADRAS.

---

### "ఆపరేషన్ అపాయకరం" —వైద్యశాస్త్రజ్ఞులు.

ఆపరేషన్ లేకుండా గొంతులో పెరుగు మాంసకండలను (టాన్సిల్సు)

## టాన్సినాల్ (రిజిష్టర్డు)

శాశ్వతంగా చక్కగా మాన్పును 5 సంవత్సరముల పరిశోధన ఫలితం: 4000 కేసులు పూర్తిగా నయమైనవి. కొండనాలిక పెరుగుట, నస్య, గొంతు బొంగురు యింకా ఎన్నో గొంతువ్యాధులకు ... టాన్సినాల్ ...

30 ... రు ...—0—0

40 ... రు ...—0—0 ...

అన్నిమందుల షాపుల్లో దొరుకుతుంది—

టాన్సినాల్ లేబరేటరీ,
58 గోవిందప్పనాయకర్ వీధి, జి. టి. మద్రాసు.

# హరిహరనాధ దేవాలయం.

## హరిహరాలయము

పినాకినీ తీరమునకు (ఇప్పటి నెల్లూరు వాటరు వర్క్సు) వెంబడిగ అగస్త్యమహర్షిచే ప్రతిష్టింపబడిన హరిహరస్వామి యను (లింగమూర్తి) ఆలయ భూగర్భ గృహములను గలవు. ఇవిచాలా పురాతనములు. అత్యంత పవిత్రములు. ఇచ్చటనే తిక్కనసోమయాజి పదునేను పర్వముల కొరవ భారతము రచించి పూర్తి చేసెను. ఈ భారతము లోని సోమయాజి కవిత్వము హరిహరస్వామి మొదలు వినినతర్వాత తెలుగువారిప్పటికిగూడా వింటూవున్నారు. ఇట్లు కొంతకాలము గడచి క్రీ. శ. ప్రారంభ సహస్రాబ్దములో దేశకాల పరిస్థితులు తారుమారై మత వైషమ్యములు ప్రబలి హిందూ దేవాలయములకు ముప్పు వాటిల్లు కాలములో ఒకప్పుడు ఈ హరిహరస్వామికి సంబంధించిన రహస్య భూగర్భగృహములో అర్చకులు స్వామివారి ఉత్సవ విగ్రహములను స్వర్ణమయ అశ్వావిగ్రహమును ఉపచార పాత్రాదులు దాచి ప్రాణములు దక్కించుకొని పలాయితులైరి. తరువాత కొంతకాలమునకైనా హిందువులందు ప్రవేశింప వీలుకాని దురాక్రమణ ప్రదేశముగా మారుటయును, నదీతీరమగుటను క్రమక్రమముగా వరదలచే పూడుపట్టి ఈ ఆలయము, తత్సంబంధ అర్చామూర్తులు, దేశీయ చరిత్రను ఆంధ్రప్రథకు దూరమై నదీతీర భూగర్భమునదాగిరి. ఇది జనపరంపరగ ఈ మండలి వాసులందరికి తెలిసినవిషయమే గాని దీర్ఘకాలమగుటచే స్థల నిర్దేశము చేసుకోలేకపోయిరి.

### పునః ప్రతిష్ట.

19 శతాబ్దాదిని నెల్లూరు పురపాలక వర్గము వారు పెన్నానదినుండి గొట్టములద్వారా నీరు సప్లయిచేయుగోరి జిల్లాఅనుమతికి తూర్పున పెన్నానది వెంబడి వాటరు టాంకుల కొరకు త్రవ్వుచుండగా అందుభూగర్భగృహమున ఉత్సవ విగ్రహములు దొరికెనవి. అయితే అప్పటికి మూలవిరాట్ గాని ఆలయముగాని కనుపడనందున ఈదొరికిన విగ్రహములు ఏదేవాలయమునకు సంబంధించినవో తెలియనందున పురాతన వస్తు పరిశోధనల చట్టంక్రింద ప్రభుత్వమువారు స్వాధీనపరచుకొని మద్రాసు మ్యూజియంలో వాటిని భద్రపరచియున్నారు. తరువాత 1921-22 సంవత్సరమున ఆప్రదేశము వెంబడిగ మరియొక అవసర కార్యముకొరకు త్రవ్వుచుండగా ఈహరిహరాలయము మూలవిరాట్ యును శ్రీ బాలాంబికయును సిద్ధి గణేశాదిమూర్తులు సహా ఆలయము భూగర్భములో కనుపడిరి. అయితే అది విమర్శనా పూర్వకముగను, అవసరాలనుబట్టి త్రవ్వి తొలగింపబడినవి.

ఇటీవల కొందరు మేధావులయిన భక్తులు పురాతత్వేతిహాస సంస్థల నిరూపణ చేసియును హరిహర చిహ్నితరేఖల బట్టిన్ని ఈ లింగమూర్తిని హరిహరస్వామినిగా గుర్తించి నెల్లూరు కాపురస్తురాలు నిడవలూరు సుబ్బమ్మ గారి ద్రవ్య సహాయముతో బ్రహ్మశ్రీ ఉదాలి సీతారామశాస్త్రి గారి ఆధ్వర్యమున సక్రమవిధానమున నూతన ఆలయ విగ్రహాది ప్రతిష్టలుజరిపి, నిత్యనైవేద్య దీపారాధనాది కృత్యములు జరిగించుచున్నారు.

### మనవి.

స్వామివారికి ఉత్సవములు జరుపుటకును, నిత్య విధులు జరుపుటకును ఉత్సవవిగ్రహములు లేవంగున కొరవడుచున్నది. గనుక ప్రభుత్వమువారు ఆ మద్రాసు మ్యూజియంలోయుండే విగ్రహములను తిరుగ దేవస్థానంవారికి వాపసు దయచేయవలెను. ఈ నెల్లూరు పట్టణవాసులు, మునిసిపల్ వారు జిల్లాబోర్డువారు ఇంకను అనధికార పుర ప్రముఖులందరు కలిసి ప్రభుత్వముతో రాయబారము జరిపి హరిహరస్వామి విగ్రహములు తిరుగ స్వస్థానమునకు చేర్పించ ప్రయత్నించుదురని కోరుచున్నాను. ఇంకా ఈవిషయమైన పోగట్టా తెలిసినవారు పత్రికా ముఖమున వెల్లడించుదురని కోరుచున్నాను.

—అగస్త్యరాజు సుబ్బరాయుడుగారు.

# తాకట్టు వడ్డీవ్యాపారపుబిల్లు

## డాక్టరు పట్టాభిగారి సపోర్టు.

తాకట్టు వడ్డీవ్యాపారస్థుల వల్ల పేదప్రజలు పడే బాధలు చెప్పరానివి. ఈ వ్యాపారంపైన సరియైన కంట్రోలు వుంచేచట్టం ఇదివరకెప్పుడో రావలసింది. ఇదిగూడ ఇప్పుడు రాగూడదని ఆందోళన బయలుదేరింది. ఈ ఆందోళన వడ్డీవ్యాపారులు బయలుదేరదీసినారు. సామాన్య ప్రజలు మేల్కొన్నారు. సెప్టెంబరు నెల 7 దిన సా॥ పీపుల్సుపార్కువద్ద, ఆంధ్ర కాంగ్రెసు కమిటీ, సాంఘిక సేవాసమితులు, కార్మికసంఘాలు కలసినవారి యాజమాన్యంక్రింద పెద్ద బహిరంగసభ జరిగింది.

డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు అధ్యక్షత వహించినారు. వారి ఉపన్యాస సారాంశాన్ని క్రిందను యిస్తున్నాము.

కాంగ్రెసు ప్రభుత్వం వున్నపుడు ఈసంబంధమైన పెద్దబిల్లు [illegible] తేవలచినారు. ఇప్పుడు [illegible] ప్రభుత్వంవారు ప్రవేశ పెట్టినారు. ఏమయితేనేమి ఇది చాలా మంచిదని, దీనికి [illegible] సిద్ధపడియుండవలెను. నాటి [illegible], కోఆపరేటివు సంఘాలు తప్ప, వ్యక్తులను వడ్డీవ్యాపారం చేయనీయ గూడదు. రెండవ దేశంలో అట్లా అమలు జరుపడానికి వీలులేదు. గనుక ఇటువంటిబిల్లులు అవసరమవుతాయి. చిన్నచిన్న మార్పులు కొన్నిచేస్తే, బిల్లు చక్కగా వుంటుంది. వడ్డీరేటు నూటికి [illegible] మించరాదు.

# అమెరీ తిరస్కారం

## పట్టాభిగారి వ్యాఖ్య.

ఆగష్టు 14 తారీకున అమెరీగారు గావించిన [illegible] ఉపన్యాసాన్ని ఒక్కమాటతో సంక్షిప్తంచేసి "లేదు" అని తిరిగి పార్లమెంటుసభలో అమెరీగారన్నారు. "తీసుకుంటే తీసుకోండి, లేక పోతేపోండి" అనేధోరణిలో వున్నది వ్యవహారం.

ఇక రావలసిందేమీ లేకపోయినా రాకతప్పదు. తుఫాను వీస్తుంది. దాన్నెదుర్కొనడానికి అందరము సిద్ధపడవలె.



# సెప్టెంబరు 27 తేది విడుదల

ఇందిరావారి

# ఇల్లాలు



బాలసరస్వతి, రాజేశ్వరరావు,
సీతాపతిరావు, రాఘవన్ మొదలగు
వారు నటించిన మహోజ్వలచిత్రం



డైరక్షన్ రామబ్రహ్మం.

| | | |
|---|---|---|
| బెజవాడ | — | దుర్గాకళామందిరం |
| గుంటూరు | — | సరస్వతీటాకీసు |
| తెనాలి | — | సత్యనారాయణటాకీసు |
| మచిలీపట్నం | — | బృందావనటాకీసు |
| ఏలూరు | — | రామకృష్ణటాకీసు |
| రాజమండ్రీ | — | హనుమాన్ పిక్చరు పాలెస్ |
| విజయనగరం | — | కృష్ణసినిమా |
| విశాఖపట్నం | — | పూర్ణాథియేటర్ |
| కాకినాడ | — | క్రౌనుటాకీస్ |
| సికింద్రాబాదు | — | రాజేశ్వరీటాకీస్ |
| బెంగుళూరు | — | సాగర్ టాకీస్ |

SOLE DISTRIBUTORS,
SARASWATI TALKIES LTD.,
BEZWADA.

Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore,